మంగళవారం 25 జూన్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

- అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి
- జగన్ సర్కారు వైఫల్య విధానాలపై శ్వేతపత్రాలు
- గంజాయి నియంత్రణపై సబ్ కమిటీ
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

5



# 16347 పోస్టులతో మెగా డీఎస్సీ

- ముఖ్యమంత్రి ఐదు హామీ సంతకాలకు కేబినెట్ ఆమోదం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..
- సార్వత్రిక పింఛనుల పెంపునకు ఓకే
- తొలిదశగా 183 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- నైపుణ్య గణన నిర్వహణకు మంత్రిమండలి ఆమోదం
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

2

## పొలిటికల్ పెన్‌కౌంటర్



పులివెందులలో జగన్‌కు వైసీపీ నుంచే నిరసన సెగ. చేసిన పనులకు బిల్లులివ్వలేదు. మా పరిస్థితేంటని కాంట్రాక్టర్ల నిలదీత. నేతల తీరుతో జగన్ అసహనం. నాలుగేళ్లుగా వందల కోట్లిచ్చినా.. కొన్ని బిల్లుల కోసం ఇబ్బంది పెడితే ఎలాగని ఆగ్రహం. జగన్ రెడ్డి ఏదోకటి చేస్తారులేనని సర్దిచెప్పిన వైఎస్ భారతి

నువ్వు నేర్పిన బూతులనే
ప్రయోగించే నీపైన!
కుమిలిపోక తప్పదుగా..
జలగన్నా.. లోలోన!!

సార్వత్రిక పోరులోన
కట్టెకదా తలబొప్పి!
పులివెందుల పుట్టింట్లో
ఫ్యానుగాళ్ల తలనొప్పి!!

సాగినంత కాలమంత
విర్రవీగె నియంతా?
దాపురించి.. పోగాలం
కక్కుగలవు తిన్నదంత!!

తనదాకా వచ్చాకే
తెలుస్తోంది.. బాధేంటో!
ఇకనైనా గుర్తించున..
తోటిమనిషి విలువేంటో!!

-మహాదేవ

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు

- త్వరలో నామినేటెడ్ పోస్టులు
- కార్యకర్తలు బలంగా ఉంటేనే... పార్టీ బలంగా ఉంటుంది
- కార్యకర్తలను వేధించిన వారికి, అక్రమార్కులకు టీడీపీలోకి నో ఎంట్రీ
- బీసీ నేతలనే పార్టీ అధ్యక్షులుగా, స్పీకర్ గా ఎన్నుకున్నాం
- పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు



3

## మంత్రి లోకేష్ బాధ్యతల స్వీకరణ!



- విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల అభినందనలు
- మెగా డీఎస్సీ విధివిధానాల ఫైలుపై లోకేష్ తొలి సంతకం

4

## నేడు, రేపు కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన

3

## డయేరియా ప్రబలే వరకు ఏం చేస్తున్నారు?

అధికారులపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం

8

## రైతులకు ఇబ్బందుల్లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా

అధికారులకు మంత్రి గొట్టిపాటి రవి ఆదేశం

9

## కొలువు తీరిన 18వ లోక్‌సభ

తొలిరోజు 280 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం - రేపు స్పీకర్ ఎన్నిక



15

## గనులు, ఎక్సైజ్ శాఖలు పూర్తి స్థాయిలో ప్రక్షాళన

- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- మంత్రిగా బాధ్యతలు స్వీకరణ
- ఓఎస్జీసీకి మైనింగ్ లీజు పునరుద్ధరణపై తొలి సంతకం

7

చైతన్యరథం



# 16347 పోస్టులతో మెగా డిఎస్సీ

- ముఖ్యమంత్రి ఐదు హామీ సంతకాలకు కేబినెట్ ఆమోదం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..
- సార్వత్రిక పింఛనుల పెంపునకు ఓకే
- తొలిదశగా 183 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- నైపుణ్య గణన నిర్వహణకు మంత్రిమండలి ఆమోదం
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి

అమరావతి (చైతన్య రథం): మెగా డీఎస్సీ -2024ను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించింది. దీనిద్వారా 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకాలు చేపడతారు. అమరావతి రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన సోమవారం ఉదయం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. దాదాపు మూడున్నర గంటలపాటు సుదీర్ఘంగా సాగిన తొలి కేబినెట్ భేటీలో పలు కీలకాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలమేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఐదు సంతకాల అంశాలను కేబినెట్ ఆమోదించింది. వీటిలో మెగా డీఎస్సీతోపాటు ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్‌నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలు ఉన్నాయి. అన్ని వర్గాలకు భరోసా కల్పించేలా మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కె.పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

## 16347 పోస్టులతో మెగా డిఎస్సీ

మెగా డీఎస్సీ -2024 ద్వారా 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి మంత్రిమండలి ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఎస్జీటీలు 6371, పీఈటీలు 132, స్కూల్ అసిస్టెంట్‌లు 7,725, టీజీటీలు 1781, పీజీటీలు 286, ప్రిన్సిపాళ్లు 52 పోస్టులను భర్తీ చేయనున్నారు. గత ప్రభుత్వం 6100 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చిందని, చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుందని వెల్లడించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని, వెంటనే మంత్రిమండలి ఆమోదించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం మంత్రి వ్యాఖ్యానించారు. ఇకపై డీఎస్సీ నిర్వహణ నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఏటా డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదించిందన్నారు. గత ప్రభుత్వం టెట్ పరీక్షను ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించకపోవడం వల్ల లక్షలాది విద్యార్థులు నష్టపోయారని, ఈ నేపథ్యంలో ఇకపై టెట్ (టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్) పరీక్షను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. నాణ్యత గల విద్యను అందించడమే లక్ష్యంగా టీచర్లకు నియామకం కంటే ముందే శిక్షణ ఇవ్వాలని, శిక్షణ డిసెంబర్ 10నుంచి ప్రారంభమవ్వాలని సీఎం చంద్రబాబు సంబంధిత శాఖాధికారులకు సూచించారు. ప్రాథమికస్థాయి నుంచే నాణ్యమైన విద్యాబోధనకు అవసరమైన విధివిధానాలను నిర్ణయించేందుకు ప్రస్తుత విద్యావిధానంతోపాటు జాతీయ విద్యా విధానాన్నీ అధ్యయనం చేయాల్సిన అవసరముందని, ఆ దిశగా అధికారులు సమాయత్తం కావాలని ఆదేశించారు.

## భూహక్కు చట్టం 2022 రద్దు

ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం 2022 రద్దు ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు చంద్రబాబు హామీ ఇవ్వడం తెలిసిందే. గత ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చినట్లు చట్టంపై సరైన అవగాహనలేని టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అనవసరమైన సమస్యలు సృష్టిస్తారని మేం గ్రహించాం. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి, గత ప్రభుత్వం ఆమోదించిన చట్టానికి తీవ్ర వైరుధ్యముంది. కొన్ని వివాదాస్పద అంశాల కారణంగా చట్టరద్దుకు మంత్రిమండలి ఆమోదించింది. ఈ యాక్ట్ ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తర్వాత మధ్యంతర, జిల్లా, న్యాయ వ్యవస్థతో సంబంధం లేకుండా నేరుగా పరిష్కారానికి కక్షిదారులు హైకోర్టుకు ఆశ్రయించే పరిస్థితిని కల్పించారు. అంటే టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏకీకృత నిర్ణయం తీసుకునే భయంకరమైన పరిస్థితి నెలకొన్నందున చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తుందని భావించడం, భూయజమాని ఒరిజినల్ డాక్యుమెంట్‌ను పొందే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో చట్టం రద్దుకు మంత్రిమండలి నిర్ణయించిందన్నారు.

## ఇక ఎన్టీఆర్ భరోసా పింఛను..

సామాజిక పింఛన్ల పథకాన్ని ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంగా మార్పుచేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ మంత్రిమండలి ఆమోదించింది. పెంపుదల నిర్ణయంతో 28 కేటగిరీలకు చెందిన దాదాపు 66 లక్షల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరనుంది. పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ఏడాదికి రూ.33వేల కోట్లకుపైగా ఖర్చు చేయనుంది. ఈ మేరకు రూ.4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్, మే, జూన్‌లకు పెరిగిన రూ.వెయ్యి రూపాయల చొప్పున కలిపి ప్రతి పింఛన్‌దారుకు మొత్తంగా రూ.7వేల పింఛన్‌ల మొత్తాన్ని జూలై 1న సచివాలయ ఉద్యోగులతో ఇంటివద్దనే అందించాలని కేబినెట్ నిర్ణయించింది. దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ.3 వేలనుంచి రూ.6 వేలకు పెంచారు. పూర్తి అంగవైకల్యమున్న దివ్యాంగులకు రూ.5 వేల పింఛన్‌ను రూ.15 వేలకు పెంచారు. కిడ్నీ, లివర్, హైలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్‌ను రూ.10 వేలకు పెంచారు. కిడ్నీ డయాలసిస్, సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా, హెచ్ఐవీ తదితర వ్యాధిగ్రస్తులకు పెన్షన్ పంపిణీ డీబీటీ ద్వారా అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. సామాజిక భద్రతా పింఛన్ల పెంపుదలవల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల అదనపు భారం పడుతుంది. ఏరియర్స్‌తో కలిపి నెలకు రూ.4,408 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంది.

## నైపుణ్య సెన్సెస్ నిర్వహణకు కేబినెట్ ఓకే..

ఏ దేశమైనా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే నైపుణ్యం కలిగిన యువత ఎంతో అవసరం. అది గుర్తించిన మన ప్రభుత్వం అందుకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు తొలి మంత్రి మండలిలోనే ఆమోదం తెలియజేసింది. ఏటా రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కాలేజీలు, 1400 డిగ్రీ కాలేజీలు, 267 పాలిటెక్నిక్ కాలేజీలు, 516 ఐటీఐ కాలేజీల నుండి దాదాపు 4.4 లక్షల యువత ఆయా కోర్సులను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. అయితే డిమాండ్, సప్లై మరియు అందుబాటులో ఉన్న సదుపాయాల ఆధారంగా స్కిల్ గ్యాప్‌ను అంచనా వేయడం, ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా చేసి ప్రపంచ యవనికపై మన ముద్ర ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యువతకు నైపుణ్య అవసరాలు అలాగే పారిశ్రామిక అనుబంధ సంస్థలు, వ్యవసాయ రంగం, మార్కెటింగ్ సంస్థలు, ప్రొడక్షన్ సంస్థలు వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య సర్వేని 3నుంచి 4నెలల వ్యవధిలో పూర్తి చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఈ సెన్సెస్‌లో అందుబాటులో ఉన్న స్కిల్ ప్రొఫైల్స్, స్కిల్ నీడ్స్, స్కిల్ ఇన్ డిమాండ్, స్కిల్ లభ్యతమధ్య అంతరాన్ని గుర్తించడం, అంచనా వేయడం, తదనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు డిజైన్‌చేసేలా ప్రభుత్వానికి సమాచారం అందించడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువత సదరు నైపుణ్యాలను సాధించేలా శిక్షణ అందించడం ఈ సెన్సెస్ ముఖ్య లక్ష్యాలు. అంతిమంగా మన రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పం.

## అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ..

రాష్ట్రంలోని పేదవారి ఆకలి దప్పులను తీర్చే లక్ష్యంతో సబ్సిడీ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు గతంలో మంజూరు చేసిన అన్నా క్యాంటీన్‌లను పున:ప్రారంభించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను కక్షపూరితంగా మూసివేసి నిరుపేదల నోటిదగ్గర ముద్ద తీసేసింది. పేదవాడి ఆకలి దప్పులను తీర్చేందుకు చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన రోజునే అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తూ సంతకం పెట్టారు. ఆమేరకు రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్‌లను పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నారు. తొలిదశలో 183 అన్నా క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మిగిలిన 20 క్యాంటీన్లను కూడా తదుపరి దశలో ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ అన్నా క్యాంటీన్‌ల ద్వారా పేద అన్నార్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం సబ్సిడీ ధరకే అందించనున్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు

- త్వరలో నామినేటెడ్ పోస్టులు
- కార్యకర్తలు బలంగా ఉంటేనే... పార్టీ బలంగా ఉంటుంది
- కార్యకర్తలను వేధించిన వారికి, అక్రమార్కులకు టీడీపీలోకి నో ఎంట్రీ
- బీసీ నేతలనే పార్టీ అధ్యక్షులుగా, స్పీకర్ గా ఎన్నుకున్నాం
- పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి కూటమి విజయానికి కృషి చేసిన నాయకు లు, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇటీవల జరి గిన ఎన్నికలను ప్రతిఒక్కరూ సవాల్‌గా తీసుకుని పోరాడటం వల్లే ఘన విజయం సాధ్యమైందన్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని పోరాడిన వారికి తప్పకుండా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు. కష్టపడ్డ వారి వివరా లను సేకరిస్తున్నామని అన్నారు. పార్టీ నేతలు ఇచ్చే రిపోర్టులతో పాటు... ఇతర మార్గాల్లో కూడా రిపో ర్టులు తెప్పించుకుని కష్టపడిన వారికే పదువులు వచ్చేలా చేస్తామని అన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారిని ఆదుకుంటేనే పార్టీ కూడా బలంగా ఉంటుం దన్నారు. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు, పార్లమెంట్ అధ్య క్షులతో చంద్రబాబు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... "ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్ల పాటు బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, యువగళం, రా...కదలిరా, ప్రజాగళం వంటి వివిధ కార్యక్రమా లతో ప్రజలతోనే ఉన్నాం. సాగునీటి ప్రాజెక్టులను కూడా సందర్శించి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాం. గత ఐదేళ్ల పాటు కార్యకర్తలు, నాయకులపై వైసీపీ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టింది. వీటన్నింటిని తట్టుకుని నిలబడ్డారు.ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసి పని చేయడం వల్ల 57శాతం ఓట్లు సాధించి, 93శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిచాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పార్టీకి నష్టం చేసిన వారికి పార్టీలోకి ప్రవేశం లేదు**

"అధికారాన్ని అడ్డం పెట్టుకుని పార్టీకి, కార్యకర్త లకు నష్టం చేసి, వేధించిన వైసీపీ నేతలకు తెలుగు దేశం పార్టీలోకి ఎంట్రీ లేదు. పార్టీకి అన్యాయం చేసిన వారిని ఉపేక్షించేది లేదు. అధికారం వచ్చింద ని స్వలాభం కోసం వచ్చే వారి పట్ల జాగ్రత్తగా వ్యవ హరించాలి. ప్రజలు నమ్మకం పెట్టుకుని కూటమిని గెలిపించారు.. వారి నమ్మకాన్ని నిలబెడదాం. పొత్తు లో భాగంగా 31మంది పార్టీ ఇంఛార్జ్‌లకు సీట్లు రాలేదు...అయినా వెనకడుగు వేయకుండా కూటమి గెలుపే లక్ష్యంగా పని చేశారు. అందువల్లే చరిత్రలో లేని విధంగా ఫలితాలు వచ్చాయి. నేను కూడా ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నా.రైట్ మ్యాన్... రైట్ పొజిషన్ అనే విధంగా భవిష్యత్తులో నిర్ణయాలు ఉంటాయి. 2029 ఎన్నికల్లో విజయానికి కూడా ఇప్పటి నుండే ప్రణాళిక ఉండాలి." అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**రాష్ట్రంలో పండుగ వాతావరణం రాబోతోంది**

"ప్రజలకు మంచి చేస్తే మనకు అనుకూల ఫలితాలే వస్తాయి. ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చుతున్నాం. మెగా డీఎస్సీకి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను గత ప్రభుత్వం స్వార్థం కోసం ప్రవేశపెట్టింది. దాని రద్దుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. పెన్షన్లు రూ.3వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు వెయ్యిచొప్పున కలిపి వచ్చే నెలలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. బకాయిలతో కలిపి రూ.7 వేలు ఇవ్వడం దేశ చరిత్రలో ఎప్పుడూ లేదు. వికలాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాం. వచ్చే నెల పెన్షన్ల పంపిణీ సచివాలయ సిబ్బందితో ఉంటుంది. గత ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పెన్షన్లు ఇవ్వడం అసాధ్యం అని చెప్పిం ది... సాధ్యం అవుతుందని చెప్పడానికే సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేపట్టబోతున్నాం. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం రాబోతోంది. ప్రజల సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఇచ్చిన మాట ప్రకారం ఫేజ్ -1 లో 183 అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పునఃప్రారంభించ బోతున్నాం. ప్రజల భాగస్వామ్యంతో అన్న క్యాంటీన్ల నిర్వహణ ఉంటుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాడు చేసిన 5సంతకాలకు కేబినెట్ భేటీలో ఆమో దం తెలిపాం."అని సీఎం చంద్రబాబు వివరించారు.

**బీసీలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుంది**

"పల్లా శ్రీనివాసరావు గాజువాకలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు. రాష్ట్ర చరిత్రలో ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదు. బీసీ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును టీడీపీ రాష్ట్ర అధ్యక్షు లుగా నియమించాం. గతంలోనూ బీసీలకే పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చాం... ఈ దఫా కూడా బీసీలకే ఇచ్చాం. వెనకబడిన వర్గాలకు టీడీపీ ప్రాధాన్యం ఇచ్చింది...ఇస్తుంది కూడా. స్పీకర్ పదవి కూడా బీసీ వర్గానికి చెందిన అయ్యన్న పాత్రుడుకు ఇచ్చాం.క్యాబినెట్ కూర్పులో కూడా సామాజిక సమతూకం పాటించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.



## అమరావతిపై వేగంగా అడుగులు

### నిర్మాణరంగ సంస్థలతో సీఎం సమావేశం

అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకుంటోంది. రాజధాని నిర్మాణ పనుల్లో భాగస్వాములైన ఏజెన్సీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమావేశమయ్యారు. టెండర్ల కాలపరిమితి ముగియడంతో.. నిలిచిపోయిన పనులపై ఎలా ముందుకెళ్లాలనే అంశాలను ఆయా కంపెనీలతో చర్చించారు. సమావేశంలో మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట అమరావతిని నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణ పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. కాంట్రాక్ట్ కంపెనీలు నిర్మాణం కోసం తీసుకొచ్చిన పరికరాలను తరలించేశాయి. దీంతో పూర్తయిన భవనాలు ముళ్లపొదలతో నిండిపోయాయి. మరికొన్ని అసంపూర్తిగా ఉండిపోయాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని నిర్మాణ ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిశీలించి వచ్చారు. ఈ నేపథ్యంలోనే రాజధాని పునర్నిర్మాణంపై నిర్మాణరంగ కంపెనీలతో సీఎం సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వైసీపీ అక్రమ కట్టడం వద్ద తెదేపా నేతల ఆందోళన

అమరావతి (చైతన్య రథం): అనంతపురం వైసీపీ కార్యాలయ అక్రమ కట్టడంపై చర్యలు తీసు కోవాలంటూ నిర్మాణ భవనం వద్ద తెదేపా ఆందోళనకు దిగింది. అక్రమ కట్టడంపై సమాధానం చెప్పాలంటూ ఆదివారంనాటి పరిణామాల్లో అధికారుల నోటీసులు అంటించడం తెలిసిందే. అక్రమ కట్టడం నిర్మాణాన్ని పరిశీలిం చేందుకు వెళ్లిన టీడీపీ మహిళా నేతలు, టీడీపీ నేతలు అకస్మాత్తుగా ఆందోళనకు దిగారు. ఆందోళనను కట్టడి చేసేందుకు ప్రయత్నించిన పోలీసులతో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజాధనంతో పార్టీ కార్యాలయాలు నిర్మించు కుంటున్న జగన్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా టీడీపీ నేతల డిమాండ్ చేశారు.

### అమర్నాథ్‌కు జీవీఎంసీ నోటీసులు

ఇదిలావుంటే, మాజీ మంత్రి అమర్నాథ్‌కు జీవీఎంసీ సోమవారం నోటీసులు జారీ చేసింది. గాజువాకలో ఎలాంటి అనుమతి లేకుండా 4 అంతస్తుల భవన నిర్మాణం చేపట్టడంపై జనసేన నేత మూర్తి యాదవ్ ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఆ ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ చేస్తూ.. వారంలోగా వివరణ ఇవ్వాలని కోరింది. ఇచ్చిన గడువులోగా వివరణ ఇవ్వకుంటే తగిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ ఆ నోటీసులో హెచ్చరించింది.

## ఏపీలో పలువురు విశ్రాంత అధికారులు రాజీనామా

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్లో గత ప్రభుత్వ హయాంలో వివిధ హోదాల్లో నియమితులైన విశ్రాంత అధికారులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. వారి రాజీనామాలను ఆమోదిస్తూ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజీనామాలు చేసిన విశ్రాంత అధికారుల్లో న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్‌రావు, విజిలెన్స్ కమిషనర్ వీణా ఇష్, పట్టణాభివృద్ధిశాఖ అదనపు కార్యదర్శి ఎం.ప్రతాప్‌రెడ్డి, కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ వెంకటరమణారెడ్డి, అదనపు డైరెక్టర్ సుధాకర్, మెంబర్ కమిషనర్ మల్లికార్జున ఉన్నారు.

## నేడు, రేపు కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతి, చైతన్యరథం: సీఎం నారా చంద్రబాబు నాయుడు నేడు, రేపు తన స్వంత నియోజకవర్గంలో కుప్పంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఉండవల్లి నివాసం నుండి బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి వచ్చి విమానంలో బెంగళూర్‌కు చేరుకొని అక్కడ నుండి కుప్పం నియోజకవర్గంలోని బెగ్గిలపల్లెకి హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. ఆయనకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులు స్వాగతం పలుకు తారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో జల్లిగానిపల్లె చేరుకొని అక్కడి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ కెనాల్‌ను పరిశీలిస్తారు. మరలా అక్కడ నుండి రోడ్డు మార్గంలో చిన్నారిదొడ్డి గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి కెనాల్‌ను పరిశీలిస్తారు. అక్కడ నుండి బయల్దేరి కుప్పం చేరుకుంటారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి 4.30 గంటల మధ్య సమయంలో కుప్పంలోని ఎన్టీయార్ సర్కిల్‌లో బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుండి ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌కు చేరుకొని పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. రాత్రి పూట అక్కడే బస చేసి మరుసటి రోజు అంటే బుధవారం ఉదయం 10.30 గంటల నుండి 12 గంటల వరకు ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తారు. ఆ తర్వాత గవర్నమెంట్ డిగ్రీ కాలేజీకి చేరుకొని అక్కడ నియోజకవర్గ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అక్కడ నుండి పీఇఎస్ మెడికల్ కాలేజీకి చేరుకొని పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 4.10 నిమిషాలకు అక్కడ నుండి హెలికాప్టర్‌లో బెంగళూర్‌కు వస్తారు.

## కంగ్రాట్స్ డియర్..

# లోకేష్‌ను ప్రశంసిస్తూ బ్రాహ్మణి ట్వీట్



అమరావతి (చైతన్య రథం): సవాళ్లతో కూడిన శాఖలను సాహసంతో ఎంచుకుని.. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్‌ను ప్రశంసిస్తూ 'కంగ్రాట్స్ డియర్.. ' అంటూ ఆయన సతీమణి నారా బ్రాహ్మణి ఆసక్తికర ట్వీట్ చేశారు. 'వ్యక్తిత్వ హననం చేసినవాళ్లే అవాక్కయ్యేలా నువ్వేంటో చూపించావ్. అంతా పల్లెలనుంచి అమెరికాకు వెళ్తుంటే, అక్కడ చదువుకున్న నువ్వు పల్లె గడపలకొచ్చి, సిమెంటు రోడ్లతో, ఎల్ఈడి వెలుగులతో రూపురేఖలే మార్చేశావ్. ఎలాంటి విమర్శలూ పట్టించుకోకుండా పనిలోపడి అవార్డుల పంట పండించావ్' అంటూ బ్రాహ్మణి కొనియాడారు. 'మీ సమర్థతతో నేటితరం భావితరం భాగ్యరేఖలు నువ్వు మార్చగలవనే నమ్మకం నాకుంది' అంటూ ట్వీట్‌లో ఆమె ధీమా వ్యక్తం చేశారు. కుటుంబపరంగా ఎల్లవేళలా మా సహకారం ఉంటుంది.. అంటూ బ్రాహ్మణి చేసిన ట్వీట్ వైరలైంది. ఈరోజు సచివాలయంలో లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వీడియోను ఈ పోస్ట్‌తో ఆమె పంచుకున్నారు.



## పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హోంమంత్రి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం మర్యాద పూర్వకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. ఇది మర్యాదపూర్వక భేటీయేనని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చీరాలలో యువతి హత్యాచారం కేసు, రాష్ట్రంలో మహిళల అదృశ్య ఘటనల కేసుల వివరాలను పవన్‌కు మంత్రి అనిత వివరించారు. శాంతి భద్రతలు, మత్తు పదార్థాల సరఫరా అంశాలపై దృష్టి పెట్టాలని హోంమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ సూచించినట్టు అధికారులు వెల్లడించారు.

చైతన్యరథం





# మంత్రి లోకేష్ బాధ్యతల స్వీకరణ!

## విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల అభినందనలు

## మెగా డీఎస్సీ విధివిధానాల ఫైలుపై లోకేష్ తొలి సంతకం

అమరావతి: రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ సచివాలయంలోకి అడుగుపెట్టిన లోకేష్, 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ - 208 చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలిసంతకం చేసి.. కేబినెట్ కు పంపారు. పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ నాయకులు లోకేష్‌ను కలిసి అభినందనలతో ముంచెత్తారు.

బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, ఎస్.సవిత, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, కనమేడల రవీంద్రకుమార్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, భాష్యం ప్రవీణ్, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, టీడీపీ ఎస్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్, అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, మాజీ ఎమ్మెల్సీలు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, బుద్ధా నాగ జగదీష్, అంగర రామ్మోహన్‌రావు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా తదితరులు లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.

### అందరిలాగే నేను...

ప్రమాణస్వీకారం సందర్భంగా అధికారులతో పాటు తనకు వేసిన కుర్చీలను పరిశీలించిన లోకేష్ తన కుర్చీకి మాత్రం ప్రత్యేకంగా కవర్ వేయడాన్ని గమనించారు. దీంతో ఆయన అందరిలాగే తాను అని, తనకు ప్రత్యేకమైన కుర్చీలు ఏమీ అవసరం లేదన్నారు. తన కుర్చీకున్న కవర్‌ను తానే స్వయంగా తొలగించారు.





















## ప్రజల మంత్రి లోకేష్‌కు అభినందనలు

### తల్లి భువనమ్మ ట్వీట్



మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రజల మంత్రి నారా లోకేష్‌కు ఆయన తల్లి నారా భువనేశ్వరీ అభినందనలు తెలిపారు. సోమవారం ఆమె ట్వీట్ చేస్తూ రాష్ట్రంలో విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేలా, ఐటి రంగంలో రాష్ట్ర సామర్థ్యాలను వెలుగలోకి తెచ్చేలా హెచఆర్‌డి, ఐటీ మంత్రిగా నారా లోకేష్ విజయవంతంగా తన విధులు నిర్వర్తించగలడని విశ్వాసాన్ని వెలిబుచ్చారు. లోకేష్ పూర్తి శక్తి సామార్థ్యాలతో రాష్ట్ర ప్రజలకు సేవ చేయగలడని, రాష్ట్రాన్ని పురోభివృద్ధి వైపు నడిపించలడని అన్నారు. లోకేష్ విజయవంతంగా తన పదవీ కాలాన్ని నిర్వహించాలని భువనమ్మ ఆకాంక్షించారు.

# వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ



- అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి
- జగన్ సర్కారు వైఫల్య విధానాలపై శ్వేతపత్రాలు
- గంజాయి నియంత్రణపై సబ్ కమిటీ
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




అమరావతి (చైతన్య రథం): విజయవాడలోని డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య వర్శిటీ పేరును డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా పునరుద్ధరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతి రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన సోమవారం ఉదయం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. దాదాపు మూడున్నర గంటలపాటు సుదీర్ఘంగా సాగిన తొలి కేబినెట్ భేటీలో పలు కీలకాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.

సమావేశం వివరాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కె.పార్థసారథి మీడియాకు వెల్లడించారు. 1986లో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌ను ఏర్పాటు చేసింది. 1998లో ఈ చట్టానికి సవరణ చేసి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా నామకరణం చేసింది. అనంతరం 2006లో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్పు చేసింది.

2022లో యూనివర్సిటీ పేరును గత ప్రభుత్వం డాక్టర్ వైయస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్చింది. ప్రస్తుతం ఆ చట్టాన్ని సవరిస్తూ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీకి ఆయన పేరుతో పున:నామకరణం చేయాలన్న ప్రతిపాదనకు మండలి ఆమోదం తెలిపింది. విదేశాలకు వెళ్లే వైద్య విద్యార్థులకు కళాశాల పేరు మారడం వలన సాంకేతికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా తిరిగి అదే పేరును పునరుద్ధరించేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

## ఏజీగా దమ్మాలపాటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డిల రాజీనామాలను ఆమోదిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

## జగన్ సర్కారు వైఫల్య విధానాలపై ఏడు శ్వేతపత్రాలు

ప్రజల్లో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై అవగాహన కల్పించేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేయాల్సిందిగా మంత్రి వర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం (ల్యాండ్, శాండ్, మైన్స్, జియాలజీ మొదలైనవి), లిక్కర్ అండ్ ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ మరియు ఆర్థిక శాఖలపై శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈనెల 28నుండి జులై 18వరకు రెండు మూడు రోజులకొకసారి శ్వేతపత్రాలు విడుదల చేయడం జరుగుతుంది. గత ఐదేళ్లలో సంస్థలు ఏవిధంగా కుంటుపడ్డాయన్న విషయాన్ని ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులకు ఉందన్నారు. ఇవేగాక అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించాలని, చివరి ఆయకట్టుకు నీరందించే దిశగా కాల్వలు, చెరువుల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో.. ప్రజారోగ్య పరిరక్షణకు సమాయత్తం కావాలని సూచించారు. అధ్వాన్నంగా మారిన రోడ్లు, రహదారులపై పాట్‌హోల్స్‌ను పూడ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీని ఆదేశించారు.

## గంజాయి నియంత్రణపై సబ్ కమిటీ

రాష్ట్రాన్ని ప్రమాదకరమైన పరిస్థితికి నెదుతున్న గంజాయి మహమ్మారిని ఉక్కుపాదంతో అణిచేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం తొలి అడుగువేసింది. గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతోపాటు శాంతిభద్రతల అంశంపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. కేబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.









## ఏపీ గవర్నర్ కార్యదర్శిగా హరిజవహర్‌లాల్ బాధ్యతల స్వీకరణ

అమరావతి (చైతన్య రథం): ఏపీ గవర్నర్ కార్యదర్శిగా ఎం. హరిజవహర్‌లాల్ సోమవారం రాజ్‌భవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థానానికి బదిలీ అవ్వడంతో.. గవర్నర్ కార్యదర్శిగా జవహర్‌లాల్ నియమితులయ్యారు. తొలుత రాజ్‌భవన్‌కు చేరుకున్న జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పిఎస్ సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి నారాయణ స్వామి, గవర్నర్ ఏడీసీలు మేజర్ దీపక్‌శర్మ, ఎన్‌వి రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టర్ హరిజవహర్‌లాల్‌కు ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది డాక్టర్ హరిజవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

## చెక్‌డ్యాంను జేసీబీతో పగులకొట్టిన దుండగులు

అమరావతి (చైతన్య రథం): బ్రహ్మంగారిమఠం మండలం ఎర్రంపల్లిలో గుర్తు తెలియని దుండగుల దుశ్చర్యకు పాల్పడ్డారు. చెక్ డ్యామ్‌ను జేసీబీతో పగలగొట్టి పరారయ్యారు. చెక్‌డ్యాంలో నీళ్లు వృథాగా పోతుండటంతో.. పంటసాగుపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు నష్టం వాటిల్లే విధంగా చెక్‌డ్యామ్‌ను పగలగొట్టిన దుండగులపై చర్యలు తీసుకోవాలని రైతాంగం ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది.

## వైసీపీది డైవర్షన్ పాలిటిక్స్: చింతమనేని

అమరావతి (చైతన్య రథం): సూపర్ సిక్స్ పథకాలు ఎప్పటినుంచి అమలు చేస్తారో చెప్పాలంటూ మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై దెందులూరు తెదేపా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతకు గురై.. కూటమి చేతిలో చిత్తుగా ఓడిన వైసీపీ నాయకులు మూసుకుని కూర్చోవాలన్నారు. ప్రశ్నించే నైతిక హక్కు వాళ్లకు లేదంటూనే.. దారినపోయే దానయ్యలాంటి కొడాలికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు చేసేదే చెప్తారని, చెప్పిందే చేస్తారని అంటూ.. సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు అమలు చేస్తుందన్నారు. పార్టీ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో జగన్ ఉన్నాడని వ్యాఖ్యానిస్తూ.. వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుందని చింతమనేని ఎద్దేవా చేశారు.

## జగన్ మితిమీరిన భద్రతపై ఫిర్యాదులు

అమరావతి, చైతన్యరథం: ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మితిమీరిన భద్రతపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. సీఎంగా ఉన్నప్పుడు ఎక్కడాలేని విధంగా భారీ భద్రత కల్పించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెక్యూరిటీ మాన్యువల్ ఉల్లంఘించారని, ప్రధానికి కూడా లేనంతగా భద్రత ఏర్పాటు చేసుకున్నారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. తాడేపల్లి, హైదరాబాద్, పులివెందులలోని. ప్యాలెస్‌ల వద్ద 986 మందితో భారీగా భద్రత ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. తాడేపల్లి ప్యాలెస్‌లో 30 అడుగుల ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఆయన భద్రత అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీస్తోంది.

## టీటీడీపై ఈవో సమీక్ష

అమరావతి (చైతన్య రథం): టీటీడీ ఈవో శ్యామలరావు సోమవారం ఆలయానికి సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ చరిత్ర, వాస్తు శిల్పం, విశిష్టత విషయాలపై అధికారులతో చర్చించినట్టు తెలుస్తోంది. వైఖానస ఆగమ, జీయంగార్ వ్యవస్థ, సేవా కార్యక్రమాలపై సమీక్షించిన ఈవో, సుప్రభాతంనుంచి ఏకాంతం సేవ వరకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ దర్శనానికి ఎంత సమయం పడుతుందో నివేదిక ఇవ్వాలని ఈవో ఆదేశించినట్టు తెలుస్తోంది.

# డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన తెలుగు సినీ నిర్మాతలు

అమరావతి (చైతన్యరథం):తెలుగు సినీ పరిశ్రమ తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందన కార్యక్రమం ఏర్పాటుకు అనుమతి ఇప్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కోరినట్టు నిర్మాత అల్లు అరవింద్ వెల్లడించారు. సోమవారం డిప్యూటీ సీఎంను తెలుగు సినీ పరిశ్రమలోని కొందరు నిర్మాతలు కలిసి అభినందనలు తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎంలను పరిశ్రమ తరఫున అభినందించడానికి అప్పాయింట్‌మెంట్ అడిగామని, అందుకు పవన్ సానుకూలంగా స్పందించారన్నారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడేందుకు పవన్ హామీ ఇచ్చారన్నారు. ౦

తెలుగు చిత్ర పరిశ్రమలోని సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించలేదని, త్వరలోనే మరోసారి కలిసి చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీరంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ



మంత్రి కందుల దుర్గేష్, నిర్మాతలు సి అశ్వనీదత్, ఎఎం రత్నం, డి సురేష్‌బాబు, ఎస్ రాధాకృష్ణ, దిల్ రాజు, భోగవల్లి ప్రసాద్, డివివి దానయ్య , సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా ప్రబలే వరకు ఏం చేస్తున్నారు?

### అధికారులపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం

అమరావతి, చైతన్యరథం: వైద్య ఆరోగ్య శాఖలో సేవల్ని మరింత మెరుగుపర్చడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలనీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ మీటింగ్ చెప్పారని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా మన మందరం కలిసికట్టుగా, బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

డయేరియా ప్రబలిన తర్వాత చేపట్టే చర్యల కంటే ముందస్తు చర్యల వల్ల ప్రాణాల్ని కాపాడినవారవుతారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఏ విధంగా నీరు కలుషితమవు తోందన్న అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై ఏపీ సచివాలయం నుండి ఆయా జిల్లాల డిఎంహెచ్వోలు, డిసిహెచ్ యస్‌లు, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయేరియాపై మీడియాలో పుంఖాను పుంఖాలుగా వార్తలొస్తాయని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించొద్దని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిని చూసి సిగ్గుపడాలన్నారు. ఏదో మమ అనిపించుకుని పైవారికి చెప్పాశాం కదా అనే వైఖరి సరికాదన్నారు. డయారియా ప్రబలి కేసులు పెరిగాక ఆందోళన పడడం కంటే క్షేత్ర స్థాయిలో



ముందే అలెర్ట్ అయి ముందస్తుగా గుర్తించగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మిగతా శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తే చాలా వరకు నివారించగలిగేవారన్నారు.

డయారియా ప్రబలుతున్నా కింది స్థాయి సిబ్బంది ఏంచేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. పైఅధికారుల పర్యవేక్షణ కూడా పటిష్టంగా ఉండాలన్నారు. ఉద్యోగ ధర్మమే కాకుండా సామాజిక బాధ్యతగా వ్యవహించాలని, ప్రజల ప్రాణాలకు జవాబుదారులగా ఉండాలని మంత్రి ఉద్ఘాటించారు. క్లోరినేషన్ సరిగా జరగుతోందా లేదా అనే విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతే కాకుండా వ్యక్తిగత శుభ్రత విషయంలో కూడా ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. 271 వాటర్ సోర్సెస్ లను గుర్తించిన వెంటనే ప్రజల్లో అవగాహన కలిగించి ఉంటే ఈ పరిస్థితి ఎందు కొస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 27 ఏళ్ల యువకుడు డయేరియా వల్ల చనిపోతే ఏం సమా ధానం చెప్తారన్నారు. ఉద్యోగులు ఉదాసీనంగా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. బద్ధకాన్ని వీడాల న్నారు. గతంలోలా ఈ ప్రభత్వం హయాంలో వ్యవహరిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండొద్దన్నారు. వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేసే దిశగా ముందు ముందు చర్యలుంటాయన్నారు. త్వరలో జిల్లాల్లో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానన్నారు. ఆసుప్రతుల్ని బలోపేతం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటామని, లోటుపాట్లను సరిదిద్దుతామనీ చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల విషయంలో కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ సిఇవో లక్ష్మీషా, డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# తెలుగులో ప్రమాణస్వీకారం

- పంచెకట్టుతో పార్లమెంట్‌కు
- సైకిల్‌పై వచ్చిన ఎంపీ కలిశెట్టి
- అందర్నీ ఆకర్షించిన తెలుగు ఎంపీలు



దిల్లీ: సోమవారం ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాల్లో తెలుగు ఎంపీలు అందర్నీ ఆకర్షించారు. తొలిరోజు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం. తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్‌నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతి రాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రా లకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా... అందులోనూ కొం దరు



ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పల నాయుడు, దగ్గు బాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్(చిన్ని), లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక్క కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. అంతకు ముందు కలిశెట్టి సైకిల్‌పై పార్లమెంట్‌కు రావడం విశేషం.

## సీనియర్ ఐఏఎస్ ద్వివేదీకి మళ్లీ స్థానచలనం!



అమరావతి (చైతన్య రథం): ఇటీవలే వ్యవసాయ, గనుల శాఖ నుంచి కార్మిక శాఖకు బదిలీపై వెళ్లిన సీనియర్ ఐఏఎస్ గోపాలకృష్ణ ద్వివేదీపై ప్రభుత్వం మరోసారి వేటు వేసింది. కార్మికశాఖ నుంచి ఆయనను తప్పిస్తూ.. సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. గత ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలకు వైసీపీ రంగులు వేయించడంపై విమర్శలు ఎదుర్కొన్న ద్వివేది, మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలకు పూర్తిగా సహకరించారన్న అభియోగాలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ద్వివేదిని జీఏడీకి పంపుతూ, పశు సంవర్థక శాఖ కార్యదర్శి నాయక్‌కు కార్మికశాఖ పూర్తిఅదనపు బాధ్యతలు అప్పగించింది.

# రైతులకు ఇబ్బందుల్లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా

## అధికారులకు మంత్రి గొట్టిపాటి రవి ఆదేశం



అమరావతి, చైతన్యరథం: ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ సరఫరా స్థితిపై ఏపీ విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులతో సమీక్షించారు. 9 గంటల విద్యుత్ సరఫరా పథకాన్ని సమీక్షించిన ఇంధన మంత్రి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మరియు రైతులను సాధికారత చేయడానికి దోహదపడే ఉచిత విద్యుత్తు రైతులకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని పటిష్టం చేయడానికి చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి శాశ్వత మరియు పటిష్టమైన వ్యవస్థను నిర్మించడంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని మరియు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం రైతులకు వారి పంటలను కాపాడుకోవడానికి హామీ ఇచ్చిందని అన్నారు. డిస్కమ్‌ల కార్యకలాపాలను సమీక్షించిన ఇంధన మంత్రి, విద్యుత్ వినియోగ దారులకు అత్యుత్తమ సేవలను అందించడానికి కృషి చేయాలని మరియు వినియోగదారుల ఫిర్యాదులు మరియు లోడ్ సమస్యలను అగ్ర ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. దెబ్బతిన్న/పాత స్తంభాలు, లూజ్ లైన్లు మరియు కండక్టర్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్/లైన్ సమస్యలను సరిదిద్దాలని మరియు వినియోగదారులకు అత్యంత భద్రత కల్పించేలా చూడాలని ఆయన డిస్కమ్‌లను ఆదేశించారు. గిరిజన ప్రాంతాలకు 100 శాతం విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిస్కమ్‌లను కోరారు.

దీనిపై స్పందించిన ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ, లైన్‌మెన్ స్థాయి నుండి చైర్మన్ వరకు విద్యుత్తు సంస్థలు ప్రభుత్వ విద్యుత్ రంగ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాయని, అందరికీ అత్యుత్తమ నాణ్యమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 23 లక్షల మంది ఎస్సీ/ఎస్టీ విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, గిరిజన ప్రాంతాల్లో శతశాతం విద్యుత్ సరఫరా చేసేందుకు ఏపీ విద్యుత్తు సంస్థలు అన్ని విధాలా కృషి చేస్తున్నాయని అధికారులు వివరించారు. అయితే, గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు వేయడం సాధ్యం కాని గిరిజన ఆవాసాలకు సోలార్ విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్డీఎస్ఎస్ (రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) యొక్క డిజాస్టర్ రెసిలెంట్ స్కీమ్ కింద విశాఖపట్నంలో భూగర్భ కేబులింగ్ ప్రాజెక్ట్ జరుగుతోందని అధికారులు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 13 కొత్త సబ్‌స్టేషన్లను 2 నుంచి 3 నెలల వ్యవధిలో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.వారు విద్యుత్ శాఖలో కొనసాగుతున్న పథకాలు మరియు ముఫ్ట్ బిజిలీ యోజన, రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్ కోసం సబ్సిడీని అందించే పథకంతో సహా సెక్టార్ ద్వారా అందించబడే ఇతర సేవల గురించి ఇంధన మంత్రికి వివరించారు. ఆర్‌డిఎస్ఎస్, పిఎం-జన్‌మన్ మొదలైన వాటితో సహా అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రాజెక్టుల పురోగతిని కూడా ఇంధన మంత్రి సమీక్షించారు.



## తప్పుచేసిన వాళ్లను బ్లాక్ లిస్టులో పెట్టండి

### పౌర సరఫరాల మంత్రి మనోహర్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): నిత్యావసరాల తూకాల్లో తేడాలున్నట్టు తేలితే సంబంధిత సరఫరాదారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ప్రభుత్వానికి సరఫరా చేసే నిత్యావసరాల తూకాల్లో తేడాలున్నట్టు ఇటీవలి క్షేత్ర పరిశీలనలో మంత్రి నాదెండ్ల గుర్తించడం తెలిసిందే. తెనాలిలో మంత్రి మనోహర్ పర్యటించిన సందర్భంలో ఉద్దేశ పూర్వకంగా తక్కువ తూకం వేస్తున్నారని తూనికల శాఖ గుర్తించింది. దీంతో మంత్రి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అధికార్లు తనిఖీలు చేపట్టి.. చక్కెర, కందిపప్పు, పామాలిన్ తూకాల్లో తేడాలున్నట్టు గుర్తించారు. తూకాల్లో 10శాతం మేరకు తేడాలున్నట్టు అధికారులు నివేదిక ఇవ్వడంతో, తప్పుచేసిన వాళ్లను బ్లాక్ లిస్టులో పెట్టాలంటూ మంత్రి ఆదేశించారు. తూకం తేడాలకు పాల్పడిన సరఫరాదారులపై లీగల్ మెట్రాలజీ చట్టం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని, తూకాల్లో తేడాలపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని మంత్రి మనోహర్ ఆదేశించారు.

# రామోజీకి అధికారిక నివాళి

## సంస్మరణ ఏర్పాట్లను పరిశీలించిన సిఆర్‌డిఏ కమిషనర్





అమరావతి, చైతన్యరథం: పెనమలూరు మండలం తాడిగడప-ఎనికెపాడు 100అడుగుల రోడ్డులో చైతన్య మహిళా జూనియర్ కళాశాల సమీపంలో నెల 27వ తేదీన నిర్వహించు స్వర్గీయ రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఏర్పాట్లను ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ సోమవారం పరిశీలించారు.

ఆయనతోపాటు కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కృష్ణ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ జిల్లాలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలసి పరిశీలించారు. దయాస్ వద్ద రామోజీరావు చిత్రపటం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి, అతిథులు పుష్పాంజలి ఘటించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. దయాస్ బ్యాక్ డ్రాప్ డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని, రామోజీరావు చిత్రపటం, యానిమేషన్లో పుష్పాంజలి విజువల్స్ ప్రదర్శించాలని సూచించారు. రామోజీరావు జీవిత విశేషాలు, పత్రికా రంగానికి చేసిన సేవలపై ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్, షార్ట్ ఫిలిం ప్రదర్శన, ముఖ్యమంత్రి ప్రధాన వేదిక వద్దకు చేరుకునే లోగా సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రధాన వేదిక పుష్పమాలలతో అలంకరించాలని, దయాస్ పైన అతిథులకు, ప్రజలకు స్నాక్స్ పంపిణీ చేయాలన్నారు. ప్రధాన వేదిక వద్ద ముఖ్యమంత్రి కాన్వాయ్ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు.ప్రధాన వేదిక ఎదుట గల చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఆవరణ, సిద్ధార్థ లేడీస్ హాస్టల్ ఆవరణ, కృష్ణవేణి విద్యాసంస్థల ఆవరణలు వివిఐపిలకు, వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో బస్సులు జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.

శానిటేషన్ తాగునీటి సరఫరా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన వేదిక వద్ద పార్కింగ్ ప్రదేశాల్లో అవసరమైన లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు పవర్ బ్యాక్అప్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ప్రధాన వెన్యూ ప్రదేశంలో దయాస్, బ్యారీకేడింగ్ ఆర్అండ్‌బి అధికారులు ఏర్పాటు చేయాలని, వివిఐపీల, పబ్లిక్ గ్యాలరీల, గ్రీన్ రూమ్‌ల వద్ద ఇన్చార్జిలను నియమించాలన్నారు. సిఆర్‌డి ఏ అదనపు కమిషనర్ అలీం బాష , సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరి, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ వాణి, ఉద్యాన శాఖ డిడి ధర్మజ, కృష్ణాజిల్లాలో వివిధ శాఖల అధికారులు, ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దశల వారిగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తాం

### - 11వ డివిజన్లో పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** నగరంలో దశల వారిగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఆధునీకరిస్తామని మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరి నారాయణ చెప్పారు. ఓపెన్ డ్రైనేజీ పక్కనే నీటి కుళాయిలు, నీటి సరఫరా పైపులు ఉండటం వల్ల పైపులకు రంధ్రాలు పడి నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైయిన్స్ వల్ల ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చునని, అయితే అండర్ గ్రౌండ్ డ్రైయిన్స్ నిర్మాణానికి వ్యయం చాలా అవుతుందని, దశల వారిగా పూర్తిచేస్తామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రెల్లీస్ కాలనీలో మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, మున్సిపల్ కమీషనర్ కలిసితో అకస్మిక పర్యటన చేసి, మున్సిల్ వాటర్లో ఫ్లోరిన్ శాతం ఎంత ఉందనేది పరిక్షించారు. అక్కడి స్థానికులతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఇంటింటికి వెళ్ళి వారికి నీటి సరఫరా ఏఏ సమయాల్లో వస్తుంది, నీటి సమస్యలు ఏమైనా ఉన్నాయనే దానిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిత్యం 600 వాటర్ శాంపిల్స్ తీశామని అన్ని నెగిటివ్ (ఏవిధమైన కలుషితం లేదని) రిపోర్టు వచ్చిందన్నారు. మంచినీటి పైపులైన్లు అధికంగా ఓపెన్ డ్రైన్స్ ప్రక్కనే ఉండటంతో వర్షాలు పడినప్పుడు, డ్రైన్లు క్లీన్గా లేనప్పుడు నీటి కలుషిత సమస్యలు వస్తాయని, అందువల్ల 2014-19 సమయంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే మురుగునీటి కాలువల్లో పూడిక తీత పనులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేవారమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా మురుగునీటి కాలువల్లో పూడిక తీసే పనులపై స్పెషల్ డ్రైవ్ పెట్టి చేయించే వారని దీనివల్ల నీటి సరఫరా అయ్యే పైపుల్లోకి మురుగునీరు చేరే అవకాశం ఉండదని చెప్పారు. ఇప్పుడు తాను మున్సిపల్ కమీషనర్లతో ప్రత్యేకంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పానన్నారు. దశల వారిగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరుస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి గతంలోనే చంద్రబాబు నాయుడు స్ట్రామ్ వాటర్ నిధులను రూ.450 కోట్లు ఖర్చు చేసి ఎల్ అండ్ టీ కంపెనీతో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరణ చేశారని చెప్పారు. ఆ సంస్థ పనులను కూడా మొదలు పెట్టి కొంత భాగం పూర్తి చేశారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సదరు కాంట్రాక్టర్లను కమీషన్ల కోసం బెదిరించడంతో వారు పనులను వదిలేసి వెళ్ళిపోయారన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం కావడంతో నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగుపరుస్తామని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, ఏ.సి.బి వెంకటేష్, జోనల్ కమీషనర్ శివ రామకృష్ణ, సి.ఇ ప్రభాకర్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, పొట్లూ రి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి తదితరులు ఉన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం !

### - నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (చైతన్యరథం) :** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద టీడీపీ అధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఈ వారం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు బావ సామర్లకోట మండలం మేడపాడు గ్రామానికి చెందిన స్వర్గీయ మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి భార్య రమాదేవి ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం పేదవారికి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత సంవత్సర కాలం పైబడి జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఎన్నికల కోడ్ కారణంగా గత రెండు మాసాలుగా అన్న క్యాంటీన్ నిలుపుదల చేశామని మళ్లీ గతవారం ప్రారంభించి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నామని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన కారణంగా జగ్గంపేటలో అన్న క్యాంటీన్ శాంక్షన్ అయి ఉందని అదేవిధంగా గోకవరం కిర్లంపూడి గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసుకుంటామని ఐదు రూపాయలకే అన్నం పెట్టి పేదవారి ఆకలి తీరుస్తామని అన్నారు. అన్నఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని కోరుకునేవారని దానిని నిజం చేస్తూ చంద్రబాబు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, రుచి హెూటల్ నాగేంద్ర చౌదరి, కంటిపూడి రామారావు, అక్కిన సుదర్శన్ రావు, చిటికెల కన్నబాబు, ఇప్పర్ల సురేష్, జోర్ల సతీష్, యల్లమల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, వేములకొండ జోగారావు, బోండా రాజేష్, బద్ది సురేష్, బచ్చల సుధీర్, దాపర్తి సీతారామయ్య, శిలామంతుల వీరబాబు, పోలినాటి ధర్మానందకుమారి, కురుమళ్ళ నాగేశ్వరరావు, రాయి సాయి, రిస్ రమణ, చేలికాని హరి, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికి తగిన ఫలితం ఉంటుంది



**గుంటూరు (చైతన్యరథం):** రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్య తలు స్వీక రించిన చంద్ర బాబు నాయుడు ని గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ సోమవారం సచివాలయంలో మర్యాద పూర్వకం గా కలిశారు. గుంటూరు అర్బన్ జిల్లాలో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన దేగల ప్రభాకర్ చంద్రబాబు అభినందించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తగిన ప్రతిఫలం ఉంటుందని ప్రభాకర్ కు చంద్రబాబు తెలిపారు.

# తప్పు చేసే వాళ్ళకి శిక్ష తప్పదు అనడానికి చీరాల ఉదంతమే నిదర్శనం

### - చీరాల ఘటనపై స్పందించిన టీడీపీ మహిళా నేత యార్లగడ్డ సుచిత్ర



**విజయవాడ (చైతన్యరథం):** ప్రకాశం జిల్లా చీరాల మండలం చీపురుపాలెం గ్రామానికి చెందిన సుచరిత అనే మహిళపై ముగ్గురు యువకులు మద్యం మత్తులో ఆమెను అత్యాచారం చేసి హత్య చేశారని, ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి 36 గంటల్లోనే నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారని, తప్పు చేసేవాళ్ళకి శిక్ష తప్పదు అనడానికి చీరాల ఉదంతమే నిదర్శనమని టీడీపీ మహిళా నేత యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోమవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ... చీరాల అత్యాచారం ఘటనపై వేగంగా స్పందించిన హెూమ్ మంత్రి వంగలపూడి అనిత సంఘటన స్థలానికి వెళ్లి బాధితుల్ని పరామర్శించి 48 గంటల్లో నిందితులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన వెంటనే పట్టుకుంటామని వెల్లడించిన నేపథ్యంలో 36 గంటల్లోనే నిందితుల్ని పట్టుకోవడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వంలో ఎవరైనా తప్పుడు పనులు చేస్తే ఖచ్చితంగా శిక్షపడుతుందన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలోని మహిళలపై ఎన్నో అత్యాచారాలు, హత్యలు జరిగిన కనీస స్పందన కూడా లేదన్నారు. అప్పటి హెూం మంత్రి ఒక మహిళ అయి ఉండి జగన్‌రెడ్డి చేతిలో కీలుబొమ్మలా ప్రవర్తించింది అన్నారు. గత ఐదు సంవత్సరాలలో హత్యలు, అత్యాచారాలు చేసిన నిందితుల్ని పట్టుకున్న దాఖలాలు కనిపించలేదన్నారు. జగన్ రెడ్డి చేతకాని పాలన, అసమర్థ పాలనతో రాష్ట్రంలోని మహిళలకు గత ఐదు సంవత్సరాలుగా భద్రత లేకుండా పోయిందన్నారు.

# వైసీపీ పాలనలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా కాపు భవనం

### - శిలాఫలకాలు ధ్వంసం చేయడం దుర్మార్గం



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ హయాంలో కాపుల అభ్యున్నతికి కేటాయించిన భవనం వైసీపీ పాలనలో అసాంఘిక కార్యకలపాలకు అడ్డగా మారిందని, అడవి తక్కెళ్లపాడులోని కాపు భవన్ కోసం నిర్మించిన శిలాఫలకాలను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారని వారిపై చర్యలు తీసుకుంటామని కాపు నేతలు వెల్లడించారు. సోమవారం గుంటూరు జిల్లా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ ఈడీ డి. దుర్గాబాయి ఘటనా స్థలాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని, కాపు భవన్‌కు కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపడతామన్నారు. టీడీపీ కాపు నాయకులు మేళం సైదయ్య మాట్లాడుతూ... 'కాపు భవన్ నిర్మాణం కొరకు గత టీడీపీ ప్రభుత్వం 50 సెంట్ల స్థలాన్ని కేటాయించి తక్షణమే భవన నిర్మాణం కొరకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి టెండర్లను కూడా పిలవటం జరిగింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ టెండర్లను రద్దు చేసి పాడుపెట్టింది. కాపు భవన నిర్మాణంతో గుంటూరు పరిసర ప్రాంతాలలోని కాపు సామాజికవర్గ ప్రజలకు, యువతకు విద్యా వసతులకు ఉపయోగకరంగా ఉంటుంది. వెంటనే నిర్మాణ పనులు చేపడతాం.' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కాపు నాయకులు బొక్కసం శివరాం, ఘంటసాల సోమశేఖర్, సింగంశెట్టి వీరయ్య, మేకల బాబురావు, జనసేన జిల్లా నాయకులు ఆళ్ల హరి, చిట్టగుంట మల్లిక, మాదాసు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంతకాలకు ఆమోదంతో

# నవశకానికి నిజమైన ఆరంభం



- సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర తొలిమంత్రివర్గ సమావేశంలోనే ముఖ్యమంత్రి మొదటిరోజు చేసిన అయిదు సంతకాలకు ఆమోదంతో నవశకానికి నిజమైన ఆరంభం పలికారని మాజీమంత్రి, చిలకలూరి పేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. అయిదు సంతకాలకు ఆమోదంతో పాటు ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలన్న నిర్ణయంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కూడా కాపాడారని ముఖ్యమంత్రి, మంత్రిమండలికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర తొలి మంత్రివర్గ సమావేశం సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా సహచర ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ... రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 1వ తేదీనే రూ.7వేల చొప్పున ఇంటికే పింఛను అందించడం ద్వారా భారతదేశ సంక్షేమ చరిత్రలోనే కూటమి ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించనుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను, అంతేస్ఫూర్తితో నిలబెట్టుకుంటున్న ఇలాంటి ప్రభుత్వం భాగస్వామి అయినందుకు ఎంతో గర్వపడుతున్నట్లు తెలిపారు. అంతకు ముందు సహచర ఎమ్మెల్యే లతో నూతన డీజీపీని కలసి శుభాకాంక్షలు తెలిపామని, పల్నాడుల్లో ఎన్నికల అనంతరం పరిస్థితులు వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# నెదర్లాండ్స్ లో కూటమి విజయగర్జన



- జూమ్‌కాల్ ద్వారా ఎన్ఆర్ఐల సేవలు కొనియాడిన టీడీపీ నేతలు

అమరావతి (చైతన్యరథం): నెదర్లాండ్స్‌లోని ఇండోవెన్ నగరంలో ఎన్డీయే కూటమి విజయోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం (జూన్ 23)న జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ నగరాల నుండి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌బాబు, టీడీపీ ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ వేమూరి రవికుమార్ తదితరులు జూమ్‌కాల్‌లో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు. మొన్నటి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపుకు ఎన్ఆర్ఐల అందించిన సహకారం ఎనలేనిదని, ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఎన్నికల్లో ఓటేసేందుకు ఏపీకి వచ్చారని అన్నారు. ఒక దుర్మార్గపు పరిపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఎన్ఆర్ఐల చూపిచొరవ వెలకట్టలేనిదన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందిస్తున్న వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఎన్ఆర్ఐల సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రత్యేకంగా చొరవ చూపించడంతో పాటు పార్టీ పరంగా అన్నివిధాలుగా అండగా ఉంటామని పలువురు టీడీపీ నేతలు భరోసా కల్పించారు. అనంతరం పలువురు ఎన్ఆర్ఐలు కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యవర్గ సభ్యులు వివేక్ కరియావుల, వెంకట్ కోకా, తేజా గోయాల్లా, శ్యామ్ పంపానా, మధుకర్ రెడ్డి, ప్రసాద్, అమర్ రావి, నవీన్ ఆచంట, జనసేన కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రతాప్, రాజు, శ్రీనివాస్, నాగరాజు, భారతీయ జనతా పార్టీ సభ్యులు ప్రతిమ సింగ్, తిరుమల నాయుడు పాల్గొని ప్రసంగించారు.



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మైన్స్ జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొల్లు రవీంద్రని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్.



తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, డ్రైనేజీ పక్కన తాత్కలికంగానివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న ఇళ్ళు లేని నిరుపేదలకు శాశ్వత ఇళ్ళు కల్పిస్తామని మున్సిపల్ కమీషనర్తో కలిసి గుడిసెలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరిశీలించారు.

## మంత్రి నారా లోకేష్‌కు అభినందనల వెల్లువ



గుంటూరు (చైతన్యరథం): రానున్న రోజుల్లో రాష్ట్రంలో మంత్రిగా నారా లోకేష్ సారథ్యంలో ఐటీ రంగంలో సమూల మార్పులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలకడం ఖాయమని రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. యువనేత నారాలోకేష్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన క్యాబినెట్ మీటింగులో మెగా డీఎస్సీ ఆమోదం పొందడం శుభపరిణామమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర మానవ వనరులు ఐటీ ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి నారా లోకేష్‌ని సచివాలయంలోని నూతన కార్యాలయంలో ప్రారంభోత్సవం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేలకోట్ల విలువైన భూములను జగన్ కొట్టేశాడు

- మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు



విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో జగన్ ఆంధ్రప్రదేశ్‌లోని విలువైన భూములను కొట్టేశాడని, వేల కోట్ల విలువైన భూములను కాజేశాడని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమా ఆరోపించారు. అది కారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని దోచేశాడని మండిపడ్డారు. ఖరీదైన ప్రాంతాలలో వైసీపీ కార్యాలయాలకు, అస్మదీయులకు భూములు కేటాయించారని విమర్శించారు. చివరకు ప్రజాప్రయోజన కార్యక్రమాల కోసం కేటాయించిన భూములనూ వదల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాల్లో భారీ రాజభవనాల నిర్మాణం వెనక క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపించారు. ఈ కేటాయింపులు కానీ, నిర్మాణాలకు సంబంధించిన వివరాలు కానీ రికార్డుల్లో ఎక్కడా కనిపించవని చెప్పారు. లెక్కల్లో చూపకుండా అందినకాడికి దండుకున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో జగన్ చేసిన ఈ భూ పందేరంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకుని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వానికి దేవినేని ఉమా విజ్ఞప్తి చేశారు.

## జగన్ చిత్రపటానికి చెప్పుల దండ

- ప్రభుత్వ స్థలాలను కారుచౌకగా కొట్టేశారంటూ సంగా తేజస్విని మండిపాటు



అనంతపురం (చైతన్యరథం): గత ఐదేళ్లలో ప్రభుత్వ స్థలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా కారు చౌకగా ఎకరానికి 1,000 రూపాయలు చొప్పున 33 ఏళ్లు రాయించుకుని వందల కోట్లు రూపాయల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో అధునాతన ప్యాలెస్ లు నిర్మించుకున్న జగన్మోహన్ రెడ్డి చర్యలను తప్పుబడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాలతో అనంతపురంలో నిర్మాణ దశలో ఉన్న వైసీపీ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతిని బయటిపెట్టి, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి అంటకాగిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ కట్టడాలను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భవనం ఎదుట అవినీతిపరుడైన జగన్ రెడ్డి ఫోటోకి చెప్పుల దండతో సన్మానించి వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలువు తీరిన 18వ లోక్‌సభ

# తొలిరోజు 280 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

- రేపు స్పీకర్ ఎన్నిక -

### 50ఏళ్ల క్రితం నాటి పొరబాటు మళ్లీ జరగొద్దు: 'ఎమర్జెన్సీ'పై మోదీ కీలక వ్యాఖ్యలు



18వ లోక్‌సభ తొలి సమావేశాలకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడారు. ఇదో అద్భుతమైన రోజు అంటూ కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతం పలికారు. సభ్యులందరినీ కలుపుకొని వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తంచేశారు.

ఈ ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. "ఈ ప్రజాస్వామ్య పార్లమెంటరీ చరిత్రలో ఇదో అద్భుతమైన రోజు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. సభ్యులందరినీ కలుపుకొని, 2047 వికసిత భారత్ సంకల్పం. ఆ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని మనమంతా ముందుకెళ్లాం" అని ఎంపీలకు పిలుపునిచ్చారు.

**ఎమర్జెన్సీ ఓ మచ్చ..**

'అత్యయిక స్థితి ఏర్పడి రేపటికి 50 ఏళ్లు పూర్తవుతాయి. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఓ మచ్చలా మిగిలిపోయింది. 50ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదు" అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. "ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరు కోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలి" అని ప్రధాని హితవు పలికారు.

ఢిల్లీ: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. సభ్యులతో ప్రమాణస్వీకార కార్యక్రమం చేపట్టారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. తొలి రోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేశారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంత సేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. ఇక్క సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్



స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులుకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

## రాజ్యసభాపక్ష నేతగా జేపీ నడ్డా



కేంద్ర మంత్రి, బాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభా పక్షనేతగా బాధ్యతలు చేపట్టనున్నారు. పెద్దల సభలో ఇప్పటివరకు పీయూష్ గోయల్ సభాపక్ష నేతగా ఉండగా.. ఇప్పుడు ఆయన స్థానంలో నడ్డాను ఎంపిక చేశారు. ఈ మేరకు సోమవారం అధికారిక ప్రకటన వెలువడింది. ప్రస్తుతం కేంద్రంలో ఆయన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా ఉన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో జేపీ నడ్డా వరుసగా మూడోసారి రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలి సిందే. గతంలో సొంత రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ నుంచి పెద్దల సభకు ఎన్నికైన ఆయన.. ఈ సారి గుజరాత్ నుంచి ఎగువసభకు వెళ్లారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడంతో నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

ఇక, పార్టీ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఈ నెలతో ముగియనుంది. అయితే, ఈ ఏడాది చివర్లో జరగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకూ పదవిలో కొనసాగాలని అధిష్ఠా నం నడ్డాను కోరినట్లు సమాచారం. అన్ని రాష్ట్రా ల్లో సంస్థాగత ఎన్నికలు 50శాతం పూర్తయిన తర్వాతే కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలని పార్టీ నిబంధనలు చెబుతున్నాయి. డిసెంబరు-జనవరిలో ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో భాజపా అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షా.. కేంద్ర హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నడ్డా.. జనవరి 2020లో పూర్తిస్థాయి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## కేరళను 'కేరళం' అని మార్చండి..

- రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ రూపొందించిన తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. వాస్తవానికి గత ఏడాది ఆగస్టులోనే ఈమేరకు తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర హోంశాఖకు పంపించింది. తొలి తీర్మానాన్ని పరిశీలించిన అనంతరం.. అందులో కొన్ని మార్పులు చేపట్టాల్సిందిగా కేంద్ర హోంశాఖ సూచించింది. దీంతో అసెంబ్లీ తాజాగా రెండోసారి తీర్మానాన్ని ఆమోదించింది. పేరు మార్పునకు సంబంధించిన తీర్మానాన్ని సీఎం పినరయి విజయన్ సభలో ప్రవేశపెట్టారు. అధికార ఎల్డీఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ సభ్యులు ఆమోదించారు.

ఈ సందర్భంగా సీఎం విజయన్ మాట్లాడుతూ.. కేరళ పేరును అన్ని భాషల్లో 'కేరళం' అని మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లోనూ అందుకు అనుగుణంగా మార్పు చేయాలన్నారు. రాష్ట్రం పేరును పూర్వం నుంచే మలయాళంలో 'కేరళం' అని పిలిచేవారని గుర్తు చేశారు. మలయాళం మాట్లాడే ప్రజల కోసం ఐక్య కేరళ రాష్ట్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే ఉందని వివరించారు. "రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మా రాష్ట్రం పేరును కేరళ అని రాశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం దానిని 'కేరళం'గా సవరించాలి. ఎనిమిదో షెడ్యూల్లో పేర్కొన్న అన్ని భాషల్లో మార్పులు చేయాలి" అని సీఎం పినరయి విజయన్ అని కోరారు.



## దక్షిణ కొరియా బ్యాటరీ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం.. 20 మంది దుర్మరణం

దక్షిణ కొరియాలోని లిథియం బ్యాటరీల కర్మాగారంలో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.30 సమయంలో సియోల్ దక్షిణ ప్రాంతంలోని హ్వాసోంగ్‌లో ఉన్న ఆరిసెల్ బ్యాటరీ ప్లాంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాదాపు 35,000 సెల్స్‌ను భద్రపర్చిన గోదాములో పేలుళ్లు జరగడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకొంది. ఇప్పటివరకు 20 మృతదేహాలను ప్రమాదం జరిగినచోట అధికారులు గుర్తించారు. డజన్లకొద్దీ ఫైర్ ఇంజిన్లు ఇక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేప ట్టాయి. లిథియం బ్యాటరీలు వేగంగా మండటం.. అత్య ధిక ఉష్ణోగ్రతలు వెదజల్లడంతో తొలుత సహాయక చర్యలు కష్టంగా మారాయి. దీనికితోడు నీరు ఈ బ్యాటరీలపై మంటలు ఆర్పలేదు. ఈనేపథ్యంలో డ్రైశాండ్‌ను కూడా వినియోగించారు.



ఈ కర్మాగారంలో ప్రమాదం జరిగే సమయంలో సుమారు 100 మంది పని చేస్తున్నారు. వీరిలో 78 మంది సురక్షితంగా బయటపడ్డారు. మంటలను అదుపు చేయడంతో సహాయక బృందాలు కర్మాగారం లోపలికి చేరుకొని మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై ఆ దేశాధ్యక్షుడు యూనుక్ యోల్ స్పందించారు. అధికారులు అందుబాటులో ఉన్న వనరులు, సిబ్బందిని వినియోగించి ప్రమాదాన్ని అదుపుచేయాలని ఆదేశించారు. ప్రపంచంలో బ్యాటరీల తయారీ రంగంలో దక్షిణ కొరియా చాలా ముందుంది. అంతేకాదు.. వాటిని వినియోగించే కార్లు కూడా అక్కడ ఎక్కువే ద. కొరియా బ్యాటరీ తయారీ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహన కంపెనీలకు సరఫరా చేస్తుంటాయి.

## అమెరికా రాయబారికి రష్యా సమన్లు

రష్యాతోపాటు క్రిమియాపై ఉక్రెయిన్ పెద్దఎత్తున డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. దాదాపు 150 మంది గాయపడ్డారు. అయితే.. క్రిమియాపై జరిపిన దాడుల్లో అమెరికా తయారు చేసిన అధునాతన క్షిపణులను కీవ్ వినియోగించినట్లు మాస్కో ఆరోపించింది. దీనికి నిరసనగా అగ్రరాజ్య రాయబారి లీన్ ట్రేసీకి సమన్లు జారీ చేసింది. "ఉక్రెయిన్ పక్షాన నిలుస్తూ.. యుద్ధంలో అమెరికా కూడా ఒక భాగంగా మారింది. ఇటువంటి క్షిపణి దాడుల వెనుక ఆ దేశ సైనిక నిపుణుల హస్తం ఉంది. ఈ ఘటనలకు వాషింగ్టన్ కూడా సమాన బాధ్యత వహించాల్సిందే. మా భూభాగంపై దాడులకు ప్రతీకార చర్యలు తప్పవు" ఒక ప్రకటనలో పేర్కొంది.

అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన ఆయుధాలను తమ భూభాగంపై వాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పుతిన్ మొదటినుంచి హెచ్చరిస్తున్నారు. అయితే.. ఆత్మరక్షణార్థం తాము సరఫరా చేసిన సుదీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంలో దాడికి వినియోగించొచ్చని వాషింగ్టన్ ఇటీవలే కీవ్కు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే తాజా దాడులు జరిగాయి. మరోవైపు.. పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులు, ఇతర ఆయుధాలను నిల్వ ఉంచిన ఉక్రెయిన్ మిలిటరీ ప్రధాన లాజిస్టిక్ కేంద్రంపై దాడి చేసినట్లు రష్యా రక్షణశాఖ సోమవారం తెలిపింది. కానీ, ఎక్కడనేది వెల్లడించలేదు. అంతకు ముందు ఖర్కీవ్‌పై క్షిపణులను ప్రయోగించింది. ఈ ఘటనలో ఒక పౌరుడు మరణించినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు.